తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రైతు సంక్షేమం కోసమే 'రైతు భరోసా కేంద్రాలు' ఏర్పాటు

-సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, డి ఆర్ ఓ శ్రీనివాసరావు

తిరుపతిరూరల్, జనవరి19 ప్రభాతవార్త: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామ స్థాయిలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని సత్యవేడు ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, డిఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, రైతు భరోసా కేంద్రాల పనితీరు, రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు, రాయితీపై ఫెర్టిలైజర్స్‌ను రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ఎరువుల పంఫిణి, ధాన్యం సేకరణ, ప్రకృతి వ్యవసాయం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను సబ్సీడిపై సరఫరా తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి ఆర్ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో రైతులకు అందుబాటులో అత్యంత దగ్గరగా తీసుకునే వ్యవస్త ఏదైనా ఉందంటే అది రైతు భరోసా కేంద్రమని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల సర్వీసులను వ్యవసాయ అధికారులు అందించేలా చూడాలన్నారు. వరికి ప్రత్యామ్నాయ్యంగా చిరుధాన్యాల పంటలను ప్రోత్సహించేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైందని, సుమారు లక్ష ఎకరాలలో వరి సాగు చేయడం జరుగుతుందన్నారు. మాండూస్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు 80శాతం రాయితీపై విత్తనాలు పంఫిణి కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పిఎం కిసాన్ 13వ విడతలో భాగంగా ప్రతి రైతు కూడా తన భూమిని ఆథార్‌తో లింక్ చేసుకోవాలని తెలిపారు. ఈకెవైసి ప్రక్రియ కూడా పూర్తి చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను నిల్వ చేసుకోవటానికి గోడౌన్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలక్ట్రిక్ మోటర్లు, పివిసి పైపులు, డీజల్ ఇంజన్లు సబ్సీడిపై సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో ఉద్యానశాఖ అధికారి హెచ్ ఓ సునీల్, పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా సిరి కల్చర్ అధికారి గీతారాణి, రీజనల్ అగ్రికల్చర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ హారతి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు...
తిరుపతి జిల్లా అనుకూలం

-పరిశ్రమలకు అన్నివిధాలా సహకారం అందిస్తాం : కలెక్టర్

కలెక్టర్‌కు జ్ఞాపికను అందిస్తున్న శ్రీసిటీ ఎండి

సత్యవేడు, జనవరి 20 ప్రభాతవార్త: పరిశ్రమల స్థాపనకు తిరుపతి జిల్లా అనుకూలమని, పరిశ్రమలకు అన్నివిధాలా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పారిశ్రామిక వేత్తలతో అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీసిటీ లోని సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడు తూ పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో ఎంతో అనుకూల వాతావరణం ఉందని, పుష్కలమైన వనరులు, రైల్వే, విమాన, రోడ్డు మార్గాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించే దిశలో సింగిల్ డెస్క్ పారిశ్రామిక విధానంలో అనుమతులు ఇవ్వడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వలన పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని అనుమతులు, సులభతరం అయ్యాయని అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యంకు ఎంతో ప్రాధా న్యత ఉందన్నారు. మన ముఖ్యమంత్రి పరిశ్రమల ప్రోత్సా హానికి పెద్దపీట వేసి ఎంఎస్ఎంఈ లను, కొత్త ఎంటర్‌ప్రిన్యూర్ లను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. శ్రీసిటీలో ఉన్న పరిశ్రమలకు సంబంధించి ఎమైనా సమస్యలు ఉంటే వాటిని జిల్లా స్థాయిలో పరిష్కారానికి వీలైతే సత్వరమే చర్యలు చేపడతామని, ఈ సమావేశానికి సుమారు 120 పరిశ్రమలకు పైగా ప్రతినిధులు హాజరవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే అంశాలపై పరిష్కారానికి తప్పకుండా సమన్వయం చేస్తామని హామి ఇచ్చారు. వివిధ పరిశ్రమల ప్రతినిధులు రాయితీ నిధుల విడుదల గురించి కోరగా త్వరలోనే విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శ్రీసిటీ పరిధిలో పిఎఫ్ కార్యాలయం, ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు, రహదారుల విస్తరణ మరమ్మతు లపై, వీధి దీపాలు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. తదుపరి జిల్లా పరిశ్రమల అభివృద్ధి సమావేశాన్ని శ్రీసిటీలో ఏర్పాటు చేయమని కంపెనీ ప్రతినిధులు కోరగా తదుపరి సమావేశం శ్రీసిటీలో ఏర్పాటు చేసి అందరూ సంబంధిత అధికారులు హాజరవుతారని ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారా నికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. కొంతమంది పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ ఐటిఐ, డిప్లొమా అభ్యర్థులు తగినంతమంది లేరని, తెలుపగా, కలెక్టర్ మాట్లాడుతూ ఇతర జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడి ఈసమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు. స్కిల్ డెవల్మెంట్ కార్యక్రమం కింద ఎంతోమందికి వృత్తి నైపుణ్యం, ఏపి స్కిల్ డెవల్మెంట్ కాలేజీని తొందర్లోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కిరణ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సుహానసోనీ, సిపివో అశోక్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ రామక్రిష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నాగేశ్వర్ రావు, ఏఈ మదన్‌మోహన్,రవాణా శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిదులు పాల్గొన్నారు.

విధులు మాకొద్దు...
మందే మాకు ముద్దు

-తొట్టంబేడులో కొలువు..కైలాసగిరుల్లో జెల్సాలు!
- రోగులను గాలికి వదిలేసిన తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు!!

వారు వృత్తిరీత్యా డాక్టర్లు. రోగాలతో ఆస్పత్రి వచ్చే జనానికి ప్రాణంపోసే సాక్షాత్తు దేవుళ్ళు. ఆరోగ్యాన్ని కాపాడుకోమని మద్యం సేవించవద్దని సలహాలిచ్చే మార్గ దర్శకులు. నెలకు వేలకు వేలు రూపాయలు వేతనాలు తీసుకుని హాయిగా ప్రశాంతంగా జీవితాన్ని గడిపే ప్రభుత్వ ఉద్యోగులు. అలాంటి ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులే విధి నిర్వహణ సమయంలో విధులకు డుమ్మాకొట్టి కొండకోనలు, ముళ్ళపొదల మధ్య కూర్చుని మద్యం సేవిస్తే వారికి ఎవరు బుద్ధిచెప్పాలి. ఎందరో డాక్టర్లు చదివి ఉద్యోగాల్లేక అలమటిస్తుంటే ప్రభుత్వ కొలువులు దొరికిన వైద్యులు ఇలా వ్యవహరిస్తుంటే సభ్యసమాజం సిగ్గుతో తలదించుకుంటోంది. విధులు నిర్వహించాల్సిన సమయంలో మందుకొట్టడానికి కైలాసగిరులు ఎంచుకున్నారు. తొట్టంబేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు. శుక్రవారం ఉదయం ఎంచక్కా కైలాసగిరుల్లోని కైలాస సదన్ సమీపంలో హాయిగా మందుకొడుతూ కెమెరాకు దొరికిపోయారు!.

ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా దర్శనమిస్తున్న వైద్యుల కుర్చీలు

ఆర్టీసి బస్టాండు వద్ద వాటర్‌బాటిళ్ళు కొనుగోలుచేసుకుని వెళ్తున్న వైద్యులు

అటవీ ప్రాంతంలో మద్యం సేవిస్తున్న ఇద్దరు వైద్యులు

తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త

రోగులకు సేవలందించాల్సిన వైద్యులు విధులకు డుమ్మాకొట్టి మందుపార్టీలు చేసుకుంటున్నారు. మండల కేంద్రంలోని తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఇలా నిత్యం చేస్తుండడం విమర్శలకు దారితీస్తోంది. పేరుకేమో గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరాలంటూ వీరు విధులకు డుమ్మా కొట్టేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఇద్దరు వైద్యులు ఉదయం ఆరోగ్య కేంద్రానికి విధులకు హాజరయ్యారు. అనంతరం పొయ్య, గాబచేను, కళ్ళిపూడి గ్రామా ల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐరన్ మాత్రలు లేవని పిర్యాదులు రావడంతో అక్కడికి వెళ్ళి పరిస్థితిని సమీక్షించారు. గంట వ్యవధిలోనే తిరుగు ప్రయాణమైన వీరు ఆరోగ్య కేంద్రానికి వెళ్ళకుండానే నేరుగా ఏరియా ఆస్పత్రికి సమీపంలో ఉన్న చెంచులక్ష్మి కాలనీ వద్ద ఉన్న ఓ మద్యం దుకాణం వద్ద మధ్యాహ్నం 1:06 గంటలకు మద్యం కొనుగోలు చేయడం, ఆర్టీసి బస్టాండు వద్ద బిర్యానీ, వాటర్ బాటిళ్ళు, చికెన్ ఇతర తినుబండారాలు చేతపట్టుకుని ఇద్దరు ఒకే బైక్‌పై సవారీ సాగించారు. దీన్ని గమనించిన వార్త ప్రతినిధి వారిని అనుసరించగా ఇద్దరు వైద్యులైన డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్‌లు పట్టణానికి సుదూర ప్రాంతం కైలాససదన్ అతిథిగృహానికి దూరంగా ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్ళి మద్యం సేవించడం కనిపించడం ఆశ్చర్యానికి గురిచేసింది. విధి నిర్వహణలో ఉండాల్సిన వైద్యులు ఇలా మద్యం సేవించి విధులకు గైర్హాజరవడం నిత్యం పరిపాటిగా మారిందని తీవ్రవిమర్శలు వెల్లువెత్తు తున్నాయి. వైద్యాధికారి రమేష్‌పై గతంలో ఇలానే ప్రకాశం జిల్లా ఒంగోలులో విధులు నిర్వహించిన చోట పిర్యాదులు రావడంతో తొట్టంబేడుకు బదిలీచేశారు. అయినా వైద్యుడు పనితీరును మాత్రం మార్చుకోలేదు. గత ఏడాది కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తుండగా ఓమహిళా సూపర్‌వైజర్ వైద్యునిపై ఉన్నతాధికారులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. అయితే అధికారులు తూతూమంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపు కున్నారు. ఉన్నతాధికారులు సరైన చర్యలుతీసుకుని ఉంటే వైద్యుడు మరలా ఇలాంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉండేది కాదు. ఉన్నతాధికారుల ఉదాసీనత వైఖరివల్ల వైద్యులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారు. ఇక కొత్తగా గత ఏడాది డిసెంబర్ 20వతేదీన ఆరోగ్య కేంద్ర వైద్యుడిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రవీణ్‌తో కలసి ఇద్దరు కైలాసగిరుల్లోని అటవీ ప్రాంతంలో మద్యం సేవించడం గమనించదగ్గ విషయం. ఓవైద్యులుగా రోగులకు సేవలందించాల్సిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కలసి మందుపార్టీ చేసుకున్నారు.అయితే 'ప్రభాతవార్త' ఆరోగ్య కేంద్రానికి చేరుకుని పరిశీలించగా మద్యాహ్నం 2ఃౖ30గంటల నుంచి 4గంట వరకు ఇద్దరు వైద్యులు ఆరోగ్య కేంద్రానికి హాజరుకాలేదు. ఇక్కడ సిబ్బందిని వైద్యులు గురించి విచారించగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళారని సమాధానం చెప్పడం గమనార్హం. ఈసంఘటనపై జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారోవేచి చూడాల్సిందే.

సేంద్రీయ వ్యవసాయంకు...
మరింత సహకారం

- ఆర్‌బికెల్లో పురుగుల మందులు పంపిణీకి చర్యలు
- మామిడి సీజన్‌కు ఫ్రూట్ కవర్స్ సరఫరా
- మాండస్ తుఫాను బాధితులకు త్వరలో సహాయం
- జిల్లా వ్యవసాయ మండలి సమావేశంలో ఛైర్మన్ రామచంద్రారెడ్డి

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ రామచంద్రారెడ్డి

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: జిల్లాలో సేంద్రీయ వ్యవసాయ సాగుకు మరింత సహకారం అందించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఛైర్మన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మామిడి సాగు ఎక్కువగా వుండటంతో మామిడి సీజన్‌ను దృష్టిలో వుంచుకొని ఉద్యానశాఖ ప్రతి మండలంలో అవగాహన సమావేశాలు నిర్వహించారని, త్వరలో మామిడి పిందెలు ఏర్పడే అవకాశం వుండటంతో కొంత సైజు వస్తే మామిడి కవర్లు ఇస్తే నాణ్యత కల్గిన ఉత్పత్తులు సాధించే అవకాశం వుంటుందన్నారు. టేబుల్ వెరైటీగా పిలువబడుతున్న ఉత్పత్తులకు ఈ కవర్లు ఇవ్వడానికి ఇప్పటికే అంచనాలు తయారు చేస్తున్నారన్నారు. ఈ కవర్లకు 50 శాతం మేరకు సబ్సిడీ ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. జిల్లాలో పట్టు పరిశ్రమ విస్తీర్ణం మరింత పెంచాలని, ప్రస్తుతం మంచి ధర పలుకుతుండటంతో ఈ మేరకు చర్యలు తీసుకొని రైతుకు లబ్ధి కలిగేలా చూడాలన్నారు. అలాగే నింద్ర షుగర్స్ రైతులకు చెల్లించాల్సిన బకాయిలను త్వరలో చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంను అన్ని విధాలా ఆదుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో రైతు సమస్యలను తెలుసుకోవడానికి రైతు భరోసా కేంద్రాలు, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఈ సమావేశాల్లో రైతుల నుండి వచ్చిన సమస్యలను జిల్లా స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ-క్రాప్ బుకింగ్, ఈకెవైసి నమోదులో సమిష్టి కృషి చేయడంతో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రానున్న కాలంలో పంట పెట్టే సమయానికి పురుగుల మందులు సైతం అందుబాటులో వుంచడానికి చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి తగ్గించి నాణ్యమైన మామిడి ఉత్పత్తులు సాధించడానికి అవగాహన సదస్సులు నిర్వహించామని దీనికి మంచి స్పందన లభించిందన్నారు. డ్రిప్‌తో పాటు టేబుల్ వెరైటీ మామిడి సాగు చేసే రైతులకు ఫ్రూట్ కవర్స్ అందించడానికి ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందన్నారు. ఏ రైతు భరోసా కేంద్రానికి ఏ మేరకు ఫ్రూట్ కవర్స్ అవసరం అవుతాయనే విషయంపై ప్రస్తుతం అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. అలాగే నర్సరీల ద్వారా నారు కొని నష్టపోయిన రైతులకు సంబంధిత నర్సరీ వారే నష్టపరిహారం చెల్లించే విధంగా చట్టం వుందని, దీనికి పక్కాగా అమలు చేస్తామమన్నారు. టమోటా పంటకు సంబంధించి ఇప్పటికే మాల్చింగ్ షీటు ఇవ్వడం జరుగుతోందన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు పత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి విత్తనాలు ఇవ్వడం జరిగిందని, నగరి ప్రాంతంలో నువ్వులు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. పంట దిగుబడి సమయంలో ప్రభుత్వమే ఈ పంటను కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాండోస్ తుఫాను వల్ల 258 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపామని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి శోభారాణి, ట్రాన్స్‌కో ఎస్ఇ శ్రీహరి, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావు, శాస్త్రవేత్త ప్రసన్నలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపాలో రాబోవు తరాలకు...
నాయకుడు నారా లోకేష్

- అన్నివర్గాలతో మమేకం కోసమే యువగళం పాదయాత్ర -వైకాపా దౌర్జన్యాలు ప్రజల కళ్లకు కన్పిస్తున్నాయి -ప్రభుత్వం చట్టాలకు లోబడి పాదయాత్రకు అనుమతులు ఇవ్వాలి - మాజీ మంత్రి

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీలో రాబోవు తరాలకు నాయకుడు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని మాజీ మంత్రి నూతనకాల్వ అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ పురం శ్రీ వరదరాజస్వామి ఆలయంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం తెదేపా నేతలు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అమర్ జిల్లా తెదేపా అధ్యక్షుడు పులివర్తినానితో కలసి మాట్లాడారు. రాష్ట్రంలో గతంలో జైలుకు పోయిన వారు కూడా పాదయాత్రలు చేశారని అలాంటి పరిస్థితి నారా లోకేష్‌కు లేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు, కులాలు, మతాలు, యువతతో మమేకం కావడం కోసమే నారా లోకేష్ యువగళం పేరిట ఈనెల 27న కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడున్నర ఏళ్ల వైకాపా పాలనలో జరిగిన దౌర్జన్యాలు ప్రజల కళ్లకు కనబడుతున్నాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి పాలనలో 35 ఏళ్లుగా కుప్పంకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడును సైతం కుప్పంలో ఇబ్బంది పెట్టారంటే పరిస్థితులు ఊహించుకోవచ్చన్నారు. కుప్పం మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో వైకాపా నేతలు ఏం చేశారో తెలుసన్నారు. దౌర్జన్యాలు, బెదిరింపులతో పాటు ప్రజల వనరులు సైతం దోచుకున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా నుంచి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. రాబోయే తరాలకు మంచి నాయకుడిగా నారా లోకేష్ ఎదగనున్నారని పేర్కొన్నారు. కాగా నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి ఈనెల 12న అనుమతులు కోరుతూ ఇదివరకే పలమనేరు, పూతలపట్టు పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకోగా ఇంతవరకు ఏ విషయం చెప్పలేదన్నారు. శుక్రవారం మరో మారు రాష్ట్ర నేత వర్ల రామయ్య డిజిపిని కలుస్తున్నారన్నారు. లోకేష్ పాదయాత్రకు త్వరగా అనుమతులు ఇవ్వాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వ చట్టాలకు లోబడి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. జిఒ నెం 1ను హైకోర్టు సస్పెండ్ చేసిందని ఈవిషయంగా సుప్రీంకోర్టు సైతం తాము ఈవిషయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొనడం జరిగిందన్నారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు పులివర్తినాని మాట్లాడుతూ సిఎం జగన్‌రెడ్డి యువతకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. 2లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. యువత, ప్రజలకు భరోసా కల్పించేందుకే నారా లోకేష్ పాదయాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, నేతలు రాజ్‌కుమార్,డా।।వెంకటేష్, సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, వేలు, ఆర్ముగం, కాణిపాకం వెంకటేష్, వేణు, పిఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'కుప్పం' పైనే... అందరి కళ్ళు !

- చంద్రబాబుపై పోటీకి సై అంటున్న పెద్దిరెడ్డి
- భరత్‌కి సిఎం హామీపై మడమ తిప్పనున్నారా!
- అసలు ఇవ్వనీ ఉత్తితి సవాలేనా

ప్రభాతవార్త-తిరుపతి:

2024 ఎన్నికలకు ఇంకా 400రోజులు గడువు ఉండగానే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న బలమైన ' కుప్పం' నియోజకవర్గంపై ఇప్పుడు అందరి చూపు మళ్ళింది. ఇటీవల చంద్రబాబు నాయుడు సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లి విచ్చేసిన సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డిపై ఘాటైన విమర్శలు చేశారు. దీనికి స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు ఓటమి తప్పదని, చంద్రబాబు ఓడించడానికి నేనే పోటీకి సిద్ధం అని ప్రకటించారు. అయితే ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా రాబోవు ఎన్నికకు కుప్పం వైకాపా అభ్యర్థి భరత్ అని అనేక సార్లు ప్రకటించడం జరిగింది. భరత్‌ను గెలిపిస్తు మంత్రి పదవి ఇచ్చి, కుప్పం అభివృద్ధికి పెద్దపీట వేస్తానని ప్రకటించడం విదితమే. మరి టిడిపి అధినేత, కుప్పం నియోజకవర్గం శాసనసభ్యుడు చంద్రబాబు నాయుడుపై వైకాపా నుంచి పోటీ చేసే అభ్యర్థి ఎవరనేది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ నుంచి గత ఎనిమిది దఫాలుగా ఎమ్మెల్యేగా తిరుగులేని మెజార్టీతో వరుసగా గెలుపు చేజిక్కించుకుంటున్న రాజకీయ చాణుక్యుడు, వ్యూహాత్మకంగా పావులు కదిపే మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తుండటమే ప్రధాన కారణంగా మారింది. 1985వ సంవత్సరం నుంచి 1989, 1994, 1999, 2004, 2009, 2014, 2019 వరకు చంద్ర బాబును అక్కడి ప్రజలు గెలిపిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ నియోజక వర్గంపై అధికార వైసిపి అధినేతలు ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో వైసిపి నుంచి అభ్యర్థిగా ఎ.చంద్రమౌళి పోటీ చేసినా బాగాతక్కువ ఓట్లతో ఓటమి చవిచూశారు. టిడిపికి 55.18శాతం ఓట్లు లభించాయి. 2014 ఎన్నికల్లోనూ కూడా ఆ ఇద్దరు అభ్యర్థులే అటు టిడిపి ఇటు వైసిపి నుంచి పోటీచేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు 02,952 ఓట్లు లభించాయి. 2009 ఎన్నికల్లో 89,952 ఓట్లుతో కుప్పం ప్రజలు గెలిపించారు. ఐదు మండలాలు ఉన్న ఈ నియోజకవర్గంలో 2019 ఎన్నికల తరువాత అధికార వైసిపి ప్రభుత్వం 2020లో కుప్పంను మున్సి పాల్టీగా మార్పు చేసింది. దీంతో ఈ ప్రాంతంపై వైసిపి పట్టు సాధించాలనే దిశగా మెల్లగా పావులు కదుపుతూ వస్తోంది. చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నేతగా, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా తనదైన హ్యాట్రిక్ సాధించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక దఫాలుగా మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 2014లో వైసిపిలోకి మారి పార్టీలో కీలక నేతగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. ఇప్పుడు చిత్తూరుజిల్లాలో ఆయనకంటూ కొంత ప్రత్యేకతతో పెద్దాయనగా పూర్వ కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానుల్లోనేగాక ప్రస్తుత వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల్లోనూ బలమైన నాయకత్వం కలిగి వున్నారు.

-'కుప్పం'పై పట్టు ఎవరిదో!?

ఇదే ఊపుతో 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, కుప్పం మున్సిపల్ ఎన్నికల్లోనూ అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు తన వ్యూహం తెలిసేలా అత్యధిక స్థానాలు గెలుచుకునేలా మంత్రి పెద్దిరెడ్డి పావులు కదిపారు. ఏకంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా కుప్పంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆ ప్రాంత ప్రజలకు అవసరాలను తీర్చుతూ మరింత చేరువకావడానికి మంత్రి పెద్దిరెడ్డికి అవకాశం కల్పించారు. గత ఏడాది ఎమ్మెల్సీగా కుప్పం ప్రాంతానికి చెందిన భరత్‌ను ఎంపికచేసి పెద్దిరెడ్డి ప్రజలకు మరింతగా భరోసాకల్పించారు. గత ఏడాది కుప్పం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా అక్కడి ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. భరత్‌ను ఆదరించి, రానున్న 2024 ఎన్నికల్లో ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలిపించి పంపితే మంత్రి పదవిని ఇస్తానని కూడా గట్టి సందేశాన్నిచ్చారు. అందరూ కుప్పం వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న భరత్ ఎన్నికల్లో పోటీచేస్తారని ఊహించు కుంటుండగా గత కొద్దిరోజులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుప్పంలో చంద్రబాబుపై తానే పోటీచేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇప్పుడు ఆ ప్రాంత వైసిపి వర్గాల్లోనూ ఎమ్మెల్సీగా ఉన్న భరత్ పరిస్థితి ఏంటనే చర్చ మొదలైంది. ఇదే సమయంలో కుప్పంపై చంద్రబాబు కూడా మరింతగా ఫోకస్ పెట్టారు. జనవరిలో వరుసగా మూడురోజులు పాటు పర్యటించి ప్రజలు తన వెంట ఉన్నారనే తెలియజేసేలా మమేకమై సంకేతాలను ఇచ్చారు. ఈనెల 27నుంచి యువగళం పేరుతో నారాలోకేష్ పాదయాత్ర కూడా తొలిగా కుప్పం నుంచే ప్రారంభిస్తుండటంతో టిడిపి శ్రేణుల్లో జోష్‌గా మారుతున్నా, 2024 ఎన్నికలకు ముందే అందరి దృష్టి కుప్పంపైనే ఉంది.

మేల్‌మరువత్తూర్ ఓంశక్తి ఆలయంలో తెలుగు మహిళల పూజలు

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త :

మేల్‌మరువత్తూర్ ఓం శక్తి ఆలయంలో శుక్రవారం కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, గుడుపల్లె మండల అధ్యక్షురాలు పద్మమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 27నుంచి యువనేత నారా లోకేష్ చేపట్టే పాదయాత్ర విజయవంతం కావాలని అలాగే రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మరలా సిఎం కావడం తథ్యమన్నారు.

నారా లోకేష్ బహిరంగసభ ఏర్పాట్లు ప్రారంభం



కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త :

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ ఈనెల 27న కుప్పం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో అదేరోజు స్థానిక హెచ్‌పి పెట్రోల్ బంకు వెనుక బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. దీంతో శుక్రవారం మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినానిలు పరిశీలించారు. జెసిబి యంత్రంతో సభా ప్రాంగణ వేదిక చదును చేసే పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీలకుడు గాజులఖాదర్‌బాషా, నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్,సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, వేలు, ఆర్యుగం,కాణిపాకం వెంకటేష్, వేణు, పిఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయి



కుప్పంరూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వంకు రోజులు దగ్గరపడ్డాయని ఎన్నికలు ఎవు ్లడు జరిగినా ప్రజలు గుణపాఠం చెబుతారని మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మల్లానూరు గ్రామదేవత ఆల యంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్ర, మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కంగుందిలో సర్పంచ్ ధనశేఖర్, సీనియర్ నేత విసి మంజునాథ్, వైస్ సర్పంచ్ తిరుపతి, ఆర్యుగం తదితరుల అధ్వర ్యంలో పూజలు చేపట్టారు. బంగానత్తంలో సర్పంచ్ రోహిత్ రవి నేతృత్వంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఈశ్వర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

కుప్పంరూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శారద కంటి ఆస్పత్రిచే ఈనెల 22న కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటిజబ్బులతో బాధపడేవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం అందించలేదని మహిళల నిరసన

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త :

కుప్పం మున్సిపల్ పరిధి 12వ వార్డు ఎస్టీఆర్, ఫిషర్ కాలనీలో తమకు ప్రతినెలా అందించే రేషన్‌బియ్యంను ఈనెల అందించలేదని మహిళలు నిరసన తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వారు చేరుకుని ఈమేరకు డిటి దేవరాజుకు వినతిపత్రం అందించారు. సంక్రాంతి పండగ ముగిసినా కూడా ఇంతవరకు తమకు బియ్యం అందలేదని శుక్రవారంతో గడువు ముగిసిందని తమ గోడు ఎవరికి చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. డిటి దేవరాజు మాట్లాడుతూ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

23, 25 తేదీల్లో సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు

– జిల్లా క్రీడల అధికారి మురళీకృష్ణ

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలను ఈ నెల 23, 25 తేదీల్లో చిత్తూరు, తిరుపతిల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి మురళీకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో 17 సంవత్సరాలు నిండిన పురుష, స్త్రీ క్రీడాకారులు పాల్గొనవచ్చునన్నారు. 23వ తేదీ ఉదయం 8 గంటలకు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియంలో అథ్లెటిక్, హ్యాండ్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్, తిరు పతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాక్సింగ్, టెన్నిస్, బ్యాడ్మింటెన్, టేబుల్ టెన్నిస్, తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్‌లో హాకీ, ఫుట్‌బాల్ క్రీడలు జరుగుతాయన్నారు.అలాగే 25వ తేది చిత్తూరు డిఎ స్ఎ స్టేడియం మెసానికల్ గ్రౌండ్స్‌లోఖోఖో,కబాడ్డీ,బాస్కెట్‌బాల్,వాలీబాల్,వెయిల్‌లిఫ్టింగ్‌క్రీడలు జిల్లాస్థా యిలోజరుగుతాయన్నారు.ఈక్రీడలుఫిబ్రవరివివరివారంలో తిరుపతిలో జరుగుతాయని ఆయన తెలిపారు.

ఈ-క్రాప్ బుకింగ్‌లో జిల్లాకు అగ్రస్థానం – జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయిలో ఈ-క్రాప్ బుకింగ్, ఇకైవైసి నమోదులో చిత్తూరు జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఈ విషయంపై ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సమిష్టిగా విధులు నిర్వర్తించి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. జిల్లాలోని 31 మండలాలకు సంబంధించి 22 మండలాల్లో 90 శాతం అంతకంటే ఎక్కువ శాతం నమోదు చేయడం

వైకాపా నాయకుడి మృతికి పరామర్శ

రొంపిచెర్ల,జనవరి 20 ప్రభాతవార్త :

రొంపిచెర్ల మండలానికి వైకాపాలో పెద్ది దిక్కుగా ఉన్న రెడ్డి చిన్నప్పనాయుడు మృతి చెందడం ఆపార్టీకి తీరని లోటని రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంత్రితో పాటు మండ లానికి చెందిన ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరరెడ్డి, సర్పంచిలుప్రసాద్‌నాయుడు, ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, అన ్నర్‌భాషా, నాయకులు సూర్యనారా యణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,కరీముల్లా, అమర్నాద్‌రెడ్డి, సీఐ ఆశీర్వాదం,ఎస్‌ఐ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వైకాపా నేతలచే విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



పెద్దపంజాణి జనవరి 20 ప్రభాతవార్త :

మండలంలోని నిడిగుంట జెడ్పీహైస్కూల్ నందు చదువుతూ అండర్ 17 వాలీబాల్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన జిల్లా బాలురు,బాలికల జట్టుకు శుక్రవారం నిడిగుంటకు చెందిన వైకాపానేత అంజప్ప కుమారుడు పవన్‌సాయి తనవంతుసాయంగా క్రీడాదుస్తులను పంపిణీ చేసారు.పాఠశాల ధ్రానోపాధ్యాయులు నౌషాద్,ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో వేతనదారుల సంఖ్య పెంచాలి : ఎంపిడిఓ

పెద్దపంజాణి జనవరి 20 ప్రభాతవార్త :

ఉపాధిహామీ పథకంలో వేతనదారుల సంఖ్యను మరింత పెంచాలని ఎంపిడిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పేర్కొన్నారు.శుక్రవారం స్థాని క మండలకార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసే ఫీల్డుఅసిస్టెంట్లు వేతనదారులను(కూలీలను) గుర్తించి వారికి 150రోజులు పనిదినాలు కల్పిం చాలని సూచించారు. రోజుకి 3090పనిదినాలు నెలకు 30500 పనిదినాలు లక్ష్యంగా మేట్ల సహాయంతో ఉపాదిహామీపథకంఅమలుచేయాలన్నారు.ఏపిఓరెడ్డెమ్మ,సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల వాసి కువైట్‌లో మృతి!

రొంపిచెర్ల,జనవరి 20 ప్రభాతవార్త :

రొంపిచెర్ల గ్రామ పంచాయతీ కొలిమివీధికి చెందిన బాదుల్లా సాహెబ్ (47) బ్రతుకు దెరువు కోసం ఐదేళ్ల క్రితం భార్య జరీనాతో కలిసి కువైట్ వెళ్లారు. భార్య జరీనా 20 రోజుల క్రితం స్వగ్రామం రొంపిచెర్లకు వచ్చింది. భర ్త బాదుల్లా సాహెబ్ ఫిబ్రవరినెలలో ఇంటికి వస్తానని చెప్పారు. అయితే గురువారం సాయంత్రం ఆయన కుట్టుపని చేసుకుంటుండగా గుండెపోటు వచ్చింది. దీనితో చికిత ్సకోసం వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు,కుమార్తె ఉన్నారు. తమకు పెద్దదిక్కు పోయిందని తమ పరిస్థితి ఏమని కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతదేహాన్ని శనివారం రొంపిచెర్లకు తీసుకువచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

లక్ష్మీపురం ఆలయంలో తెదేపా నేతల ప్రత్యేక పూజలు

కుప్పం, జనవరి 20 ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధి లక్ష్మీపురం శ్రీవరదరాజ స్వామి ఆలయంలో శుక్రవారం తెదేపా నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 27నుంచి యువనేత నారా లోకేష్ తన పాదయాత్రను లక్ష్మీపురం ఆలయంలో పూజల అనంతరం ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో దేశం నేతలు ఆలయంలో పూజలు చేపట్టారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా తెదేపా అధ్యక్షుడు పులివర్తి నాని, తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీలకుడు గాజులఖాదర్‌బాషా, నేతలు రాజ్‌కుమార్,డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు సోమ శేఖర్, జిమ్‌దాము, వేలు, ఆర్యుగం,కాణిపాకం వెంకటేష్, వేణు, పిఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్త మృతి.. ఆర్థికసాయం

కుప్పంరూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

మండలంలోని కొటాలూరు పంచాయతీ గుండ్లమడుగు గూలివటంకు చెందిన తెదేపా కార్యకర్త వెంకటేష్ మృతి చెందాడు. ఈయన మృతికి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు తరపున పదివేల ఆర్థికసాయాన్ని తెదేపా నేతలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్రన్, మాజీ సర్పంచ్ సంజీవరాజులు నాయుడు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అభివృద్ధి..సంక్షేమం సిఎం జగనన్నతోనే సాధ్యం : ఎమ్మెల్సీ

శాంతిపురం, జనవరి 20 ప్రభాతవార్త :

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సిఎం జగనన్నతోనే సాధ్య మని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. శుక్రవారం 64 పెద్దూరు పంచాయతీ సోలిశెట్టిపల్లి, గెసికపల్లి గ్రామాల్లో ఆయన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, బాబురెడ్డి, దండపాణి, నిసార్, చెంగప్ప, స్థానిక నేతలు పాల్గొన్నారు.

యువగళం విజయవంతం కావాలని కాణిపాకంలో పూజలు

కాణిపాకం, జనవరి 20 ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం కావాలని కోరుతూ కుప్పం తెలుగు యువత నాయకులు శుక్రవా రం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. యువగళం పేరుతో 400 రోజుల పాటు సాగే పాదయాత్రను నారా లోకేష్ ఈనెల 27న కుప్పం నుండి ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమం యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆలయంలో స్వామివారి చెంత పాదయాత్ర లోగోను వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు చెక్కునత్తం మణి,శాంతిపురం యువత అధ్యక్షుడు సుబ్బు, పార్లమెంట్ యువత కమిటీ సభ్యులు లోకేష్, మంజు, వెంకట రమణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు శ్రీవిఘ్నేశ్వర పిరమిడ్ క్షేత్రంలో ఆత్మజ్ఞాన సదస్సు

తవణంపల్లె, జనవరి 20 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండ–చిత్తూరు రహదారిలోని సిద్ధపల్లె వద్ద వెలసిన శ్రీవిఘ్నేశ్వర పిరమిడ్ శక్తి క్షేతం నందు ఈనెల 22న ఆత్మజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా స్పిరిచ్యువల్ సొసైటీ మరియు గ్లోబల్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పశువుల తలకెక్కిన రాజకీయం...!

చౌడేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :

రాజకీయాలను మనుషుల తలకెక్కించుకొన్నవారిని చూశాం... అయితే మనుషులేకాదు పశువులూ కాదేవి అనర్హం అన్నట్లుగా తయారైంది సమాజం...ఇష్టనేతలను కొందరు నెత్తిన పెట్టుకొని ఊరేగుతున్న దృశ్యాలను నిత్యం సామాజిక మాధ్యమాలు, పత్రికల్లో చూస్తున్నాము. గతంలో పశువుల యజమానులు, సినిమా హీరోల ఫోటోలను పశువులపై వుంచి గ్రామాల్లో సందడి చేసేవారు. అయితే ప్రస్తుత పశువుల పండుగల్లో వారివారి పశువులకు తమకిష్టమైన నాయకుల ఫోటోలను, పార్టీ జెండాలను కొమ్ములకు కట్టి ఊరేగించారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేసుకొన్నారు. ఓరి వెర్రి పిచ్చిమొగ్గలయ్యా...పశువులకూ తప్పలేదా రాజకీయమంటూ ప్రజలు పెదవి విరుచుకోవడం కనిపించింది.

రాహుకాలాభిషేకానికి విశేష స్పందన

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 20 ప్రభాతవార్త :

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి జరిగిన రాహుకాలాభిషేకానికి విశేష స్పందన లభించింది. ఉదయాన్నే గంగమ్మకు విశేషాభిషేకం, అలంకరణగావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఒ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది వసతులు సమకూర్చారు.

వెండి కవచాల వితరణ

సదుం, జనవరి20 ప్రభాతవార్త :

సదుంలోని రేగల్లు రోడ్డులో ఉన్న శ్రీవల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి వారి ఆలయానికి సదుం గ్రామానికి చెందిన బత్తులూరి వెంకటరమణ,సుందరమ్మ దంపతులు శుక్రవారం వెండి కవచాలను వితరణగా ఇచ్చారు. ఈమేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్.కృష్ణారెడ్డికి వీటిని అందజేశారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

కోట, జనవరి 20 ప్రభాతవార్త :

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు పొందవచ్చని ఇంటర్నల్ క్రాప్ రీసెర్చ్ పర్సన్ పి.రోషిణి పేర్కొన్నారు. శుక్రవారం కోట మండలం గూడలిలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా రోషిణి మాట్లాడుతూ నేడు రైతులు అధిక మోతాదులో పురుగుమందులను వినియోగించడం ద్వారా పంటలో రసా యన అవశేషాలు పేరుకుపోతున్నాయన్నారు. తద్వారా మానవుల్లో రోగాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ప్రస్తుత సీజన్‌లో వరిపంటను ఎర్రతెగులు పీడిస్తుందన్నారు. ఎర్ర తెగులు నివారణకు నాలుగు రోజులు పులసబెట్టిన మజ్జిగను ఎకరాకు ఐదు లీటర్లు చొప్పున పిచికారీ చేయాలన్నారు. కోట మండల విస్తరణ అధికారి తిరుపతయ్య పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో రోడ్డుభద్రతా వారోత్సవాలు

సూళ్లూరుపేట, జనవరి 20 ప్రభాతవార్త :

సూళ్లూరుపేటలో రాష్ట్ర రవాణా రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రభుత్వ రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గోకులకృష్ణ విద్యార్థుల సహకారంతో వాహనదారులకు అవగాహన కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలో భాగంగా ఆర్‌సి, పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సురెన్స్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కారులో వెళ్లే వారు సీటు బెల్టు పెట్టుకోవడంతో పాటు మద్యం సేవించి కార్లు నడపరాదని విజ్ఞప్తి చేశారు.

నవజీవన్ సంస్థచే ఉచిత వైద్యశిబిరం

సూళ్లూరుపేట, జనవరి 20 ప్రభాతవార్త :

సూళ్లూరుపేటలోని నవజీవన్ ఆర్గనైజేషన్, డిఎపిసియు సహకారంతో శుక్రవారం గమండ్లవీధి, సోనియాగాంధీ నగర్‌లలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు కొంతమంది రక్తనమూనాలు సేకరించి ఉచితంగా పరీక్షలు చేశారు. వారికి వైద్యసలహాలు అందించారు. అనంతరం ఆర్ఎఎఫ్ కరపత్రాలను పంపిణీ చేశారు. సుఖవ్యాధులు, ఎయిడ్స్ సోకకుండా జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ పిఐ ప్రాజెక్టు మేనేజర్ బాలాజి, ఎఎన్ఎం అనిత, వి.ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

వైసీపీ పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే

దొరవారిసత్రం, జనవరి 20 ప్రభాతవార్త :

పేదల ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవ య్య అన్నారు. శుక్రవారం దొరవారిసత్రం మండలం ఉచ్చూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సంజీవయ్య ఇంటింటా తిరుగుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉచ్చూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు, సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్టుబోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పూలు, హారతులతో ఘనస్వాగతం పలికారు. వీరితో పాటు వైసీపీ నాయకులు బట్టా వెంకటరమణయ్య, భాస్కర్‌రెడ్డి, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ఓజిలి, జనవరి 20 ప్రభాతవార్త :

జగనన్న గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ డి.లాజరస్, ఎంపిడిఓ రజనీకాంత్ లబ్ధిదారులను కోరారు. శుక్రవారం ప్రభుత్వ గృహాల నిర్మాణాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జగనన్న గృహాల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.లాజరస్, ఎంపిడిఓ రజనీకాంత్, హౌసింగ్ ఏఇ శ్రీనివాసులు, నాయకులు జి.వెంకటయ్య, విఆర్ఓ

యోహాన్, పంచాయతీ కార్యదర్శి రేణుక తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మించుకోవాలి

వాకాడు, జనవరి 20 ప్రభాతవార్త :

పక్కా గృహాలను నిర్మాణం చేపట్టిన వెంటనే విడతల వారీగా బిల్లులు సకాలంలో పడుతున్నాయని వెంటనే పక్కా గృహాలను నిర్మించుకోవాలని హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం వాకాడు మండలం వాలమేడు, జమీన్ కొత్తపాలెం గ్రామాలలో పక్కా గృహాల పై అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో వాలమేడు సర్పంచి రౌతు శంకరమ్మ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని మంజూరైన పక్కా గృహాలు వెంటనే నిర్మించుకోవాలని తెలిపారు. వెంటనే బిల్లులు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ పుల్లమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయితీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన అధికారులు

వాకాడు, జనవరి 20 ప్రభాతవార్త :

వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమా ర్‌రెడ్డిని శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గం, సైదాపురం మండలం పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (వాకాడు, చిట్టమూరు మండలాల ఇన్చార్జి) వేము, విజయానంద దయాల్, శుక్రవారం నేదురుమల్లి నివాసంలో రామ్ కుమార్‌రెడ్డికి పూల మాలు వేసి శాలువా కప్పారు. సైదాపురం, వాకాడు, చిట్టమూరు మండలాల్లో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులుపైఆయనకితెలిపారు. ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, పలువురు సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ కోత

సూళ్లూరుపేట, జనవరి 20 ప్రభాతవార్త :

సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి 9 గం టల వరకు విద్యుత్ కోత అమలు చేస్తున్నట్లు ఎడిఎఖాదర్‌బాషాశుక్రవారంతెలిపారు.220 కెవి విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ కోత విధిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సూరపు అగ్రహారంతో వేగంగా భూహక్కు పట్టాలు

దొరవారిసత్రం, జనవరి 20 ప్రభాతవార్త :

దొరవారిసత్రం మండలం సూరపుఅగ్రహారం గ్రామంలో శుక్రవారం జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా సాదా బైనామా గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న భూమి రీసర్వే చేసి, ఆ భూమిలో సాగు ఎవరన్నది అధికారులు గుర్తించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూరికార్డులను ఈ పథకం ద్వారా పేదల కల నెరవేరుతుందని డిబిసిడబ్ల్యుఓ స్పెషలాఫీసర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. వీరితో పాటు తహశీల్దార్ గోపినాథ్‌రెడ్డి, రీసర్వే డిప్యూటి తహశీల్దార్ చంద్రబాబు, మండల సర్వేయర్ కెటి రామారావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, విఆర్ఓ జ్ఞానేంద్రలు ఉన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం

నాయుడుపేట రూరల్, జనవరి 20 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్‌రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో మేనకూరు సర్పంచ్ సిహెచ్ సురేష్ ఆధ్వర్యంలో స్థానిక యువత ఘనంగా సన్మానించారు. అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన కట్టా సుధాకర్‌రెడ్డికి స్థానిక యువత శాలువాలు కప్పి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, చక్రతేజ, దినేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మస్తాన్ ఎన్నిక

వెంకటగిరి, జనవరి 20, ప్రభాతవార్త:

వెంకటగిరి మండల సర్పంచు అధ్యక్షుడిగా మస్తాన్ ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులందరూ సమావేశం అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. సర్పంచుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని మస్తాన్ తెలిపారు. ఎంపీపీ తనూజరెడ్డి, ఎంపీడీవో కోటేశ్వరరావు అధ్యక్షుడు మస్తాన్‌ను అభినందించారు.

చల్లా కాలువ పొర్లు కట్టల ఆక్రమణ

– ప్రేక్షకపాత్రలో నీటిపారుదల శాఖ అధికారులు

కోట, జనవరి 20 ప్రభాతవార్త :

కోట, విద్యానగర్‌ల మధ్య వందలాది ఎకరాలకు సాగునీరు అంది స్తున్న చల్లా కాలువ పొర్లుకట్టలను అటు తెలుగుదేశం ప్రభుత్వం నీరుచెట్టు పథకం కింద రూ.50 కోట్లతో పటిష్టం చేశారు. పొర్లు కట్టలు పటి

ముస్లిమ్‌ల సంక్షేమానికి టిడిపి కృషి : గాలి భానుప్రకాష్

పుత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త :

ముస్లిమ్‌ల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని ఆ పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం గేట్‌పుత్తూరు ఆనంభట్టు రోడ్‌లో ఖాదర్ వలీ దర్గాలో జరిగిన గంధపు మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1984లో తెలుగుదేశం పార్టీ పాలనలోనే ముస్లిమ్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటైందని గుర్తు చేశారు. మతసామరస్యాన్ని కాపాడే లౌకికవాద పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. రాజకీయంగా, సామాజికంగా తెలుగుదేశం పార్టీ వల్లే ముస్లిమ్‌లు రాష్ట్రంలో అభివృద్ధి చెందారని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిమ్‌లకు సబ్సిడీ రుణాలు ఇచ్చారని, దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు అమలయ్యాయన్నారు.టిడిపి పట్టణాధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, నాయకులు డి.ఎస్.గణేష్, ఎస్ఎఖాజాపీర్,మహ్మద్ రఫీ, హమీద్ బాషా, ఇక్బాల్, నజీర్, షకీల్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మానవ మరణాలకు మొదటి కారణం గుండెపోటు!

-డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జింకా రామాంజనేయులు

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త:

మానవ మరణాలకు గుండెపోటు మొదటి కారణమని డిప్యూటీ సివిల్ సర్జన్ జింకా రామాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని నరశింగాపురంలో శుక్రవారం గుండెపోటుపై శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి లక్ష మంది 235 మంది గుండెపోటు కారణంగా మృతి చెందుతున్నట్లు తెలిపారు.గుండెపోటు నివారణకు శారీక శ్రమ, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు అధిక కొవ్వు, అధిక క్యాలరీలు కలిగిన ఆహారం తీసుకోవద్దన్నారు. అనంతరం సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సివిఎస్ రాయుడు మాట్లాడుతూ గుండె పోటు రోగులకు ఖరీదైన చికిత్స రుయాలోఉచితంగాఅందిస్తున్నట్లుతెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్ అఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సమస్యకు తహశీల్దార్ శిరీషా పరిష్కారం

చంద్రగిరి, జనవరి 20 ప్రభాతవార్త:

ఐదు దశాబ్దాల శ్మశాన వాటిక సమస్యకు తహశీల్దార్ శిరీషా చూపిన చక్కటి పరిష్కారంతో ఆముదాల కోన గ్రామస్థులు కృతజ్ఞతతో శుక్రవారం ఘన సత్కారం చేశారు. వివరాల్లోకెళితే.. ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ ఆదేశాల మేరకు వైసిపి దక్షిణ మండల అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి ఆముదాల కోన ప్రజల సమస్యను తహశీల్దార్ శిరీషాకు వివరించారు. బాధిత ప్రజల ఇబ్బందులపై రెవెన్యూ అధికారులతో సమీక్షించుకుని సమస్య పరిష్కారానికి తహశీల్దార్ చర్యలు తీసుకున్నారు. దీంతో 50 ఏళ్ళ శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించిన ఎంఎల్ఏ చెవిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రమంలో తహశీల్దార్ శిరీషా, అగరాల దేవారెడ్డిలను ఘనంగా సన్మానించారు.ఆర్ఐ సులోచన, విఆర్ఓ వెంకన్న నాయుడు,గ్రామస్థులు పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాదానికి విరాళం

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే నిత్యాన్న పథకానికి నెల్లూరు జిల్లా వాసులు శుక్రవారం భూరి విరాళాన్ని అందించారు. వేదాయపాళెంకు చెందిన రామాజయంతి వేదశ్రీ,రామజయంత్‌వేద రామగీతా లక్ష్మీ శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించుకొనుటకు వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుదర్శనం ఏర్పాటు చేసారు. తరువాత ఆలయంలో నిర్వహిస్తున్న పథకాలకు సంబం దించి వివరించారు. సంతృప్తి చెందిన వారు ఇక్కడ నిర్వహిస్తున్నన నిత్యాన్న పథకానికి రూ.1,10,116లు విరాళంగాఅందించారు.ఎఇఒసతీష్‌మాలిక్,విరాళంకౌంటర్‌ఇన్‌చార్జిబాలాజి,కామేశ్వరరావు పాల్గొన్నారు.

26 నుంచి ప్లాస్టిక్‌పై పూర్తి స్థాయి నిషేధం: కమిషనర్

పుత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సీల ఉత్పత్తి, దిగుమతిలతో పాటు వినియోగం, ముద్రణ, రవాణా, ప్రదర్శనలను నిషేధించిందని మునిసిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు జిఒ నెంబరు 75 విడుదల చేశారన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పుత్తూరు పట్టణంలో ఇకపై ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా భావించాలని ప్రజలను కోరారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ సంచులు వినియోగించాలని, అలాగే ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సీల స్థానంలో కాటన్ బ్యానర్లు, కాటన్ ప్లెక్సీలు ప్రదర్శించాలని సూచించారు. పట్టణంలోని ప్లాస్టిక్ బ్యానర్లు, ప్లెక్సీలు, క్యారీ బ్యాగ్‌లను అమ్మడం గాని, కొనడం గాని చేయరాదని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలంతా సహకరించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

మినరల్‌వాటర్ ప్లాంట్లపై విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

తిరుపతినగరం,జనవరి 20ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో ప్రజలకు తాగునీటిని సరఫరాచేస్తున్న, అందిస్తున్న మినరల్ వాటర్‌ప్లాంట్లపై తిరుపతి విజిలెన్స్ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం అదనపు ఎస్పీ కె.ఈశ్వర్‌రెడ్డి సిబ్బందితో తనిఖీలుచేశారు. కార్వేటినగరం , పాడిపేట,బట్టికండ్రిగ, గీపాలెం ప్రాంతాల్లోని మినరల్ వాటర్‌ప్లాంట్స్, ఆర్ఓ ప్లాంట్స్‌తనిఖీలు చేసి లైసెన్స్, నీటినాణ్యత,శుభ్రతపై తనిఖీలు చేశారు. వాటర్‌ప్లాంట్స్ పైనిరంతరంతనిఖీలుకొనసాగుతాయనినిబంధనలుపాటించకుంటేచర్యలుతప్పవని హెచ్చరించార

ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో తప్పులు లేకుండా చర్యలు

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల స్థానం ఓట్ల నమోదుకు సంబంధించి ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి, ఎన్‌రోల్‌మెంట్ అధికారి రాజశేఖర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదుకు సంబంధించి శుక్రవారం కలెక్టరేట్‌లో జరుగుతున్న డూప్లికేషన్, డిలీషన్ కార్యక్రమంను డిఆర్ఓ రాజశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ఆధార్ కార్డులను సరిచూసి ఎదైనా ఫిర్యాదులు వుంటే చూసి తీసివేయాల్సివుంటుందన్నారు. ఈ కార్యక్రమంను అత్యంత పకడ్బందీగా నిర్వహించి పూర్తి చేయాలని విధులు నిర్వర్తించే సిబ్బందిని ఆదేశించారు. అలాగే వ్యవస్థ మొత్తం ఆన్‌లైన్ విధానంలో వుండటంతో చిన్న తప్పు జరిగినా మొత్తం రాకుండా పోవడానికి అవకాశం వుండటంతో విధులను మరింత జాగ్రత్తగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

సీజనల్ వ్యాధుల కట్టడికి పక్కా చర్యలు : మేయర్

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల కట్టడికి పక్కా చర్యలు చేపట్టాలని మేయర్ అముద అధికారులను ఆదేశించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పురస్కరించుకొని శుక్రవారం 39వ డివిజన్‌లో మేయర్ అముద వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఇళ్ళలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు చేసే పాత్రలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. అధికారులతో కలిసి పలు ఇళ్ళను పరిశీలించిన మేయర్ అముద ఈ సందర్భంగా డెంగ్యూ జ్వరాల నియంత్రణ కోసం రూపొందించిన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ళ నిర్మాణాల పురోగతికి నోడల్ ఆఫీసర్లు

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పరిధిలో ఇళ్ళ నిర్మాణాలను మరింత వేగవంతం చేయడానికి వార్డు కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళడం కోసం లేఅవుట్ల వారీగా కమీషనర్ డాక్టర్ జె.అరుణ నోడల్ అధికారులను నియమించారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఏడు లేవుట్లలో నిర్దేశించిన 1,273 ఇళ్ళ నిర్మాణాలను మార్చి 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్ణయించి ఈ మేరకు నోడల్ అధికారులను నియమించినట్లు కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. తేనెబండ లేఅవుట్‌కు కమీషనర్ డాక్టర్ జె.అరుణ నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించనుండగా, తిమ్మసముద్రం లేఅవుట్‌కు ఎసిపి రామకృష్ణుడు, దొడ్డిపల్లి లేఅవుట్‌కు ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, బండపల్లి-1 లేఅవుట్‌కు టిపిఓ మురళీకృష్ణ, మురకంబట్టు లేఅవుట్‌కు డిఇ రమణ, అనుపల్లి లేఅవుట్‌కు ఎఇ శ్రీధర్, బండపల్లి లేఅవుట్-1కు సిఎంఎం గోపిలు నోడల్ అధికారులుగా వ్యవహరించనున్నారు.

సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

గుడిపాల, జనవరి 20 ప్రభాతవార్త:



సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని పేయనపల్లి సచివాలయ పరిధిలోని పాల్‌పురం నుండి శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా! లేదా! అని అడిగి తెలుసుకొన్నారు. ప్రజలకు ఎదైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసాదిరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, మండల పార్టీ కన్వీనర్ జనార్ధన్, తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు రజనీకాంత్, దీనా, విక్టర్, కారుమేఘం, శింబు, శేఖర్, శ్యాముల్‌బాబు, సాయి, సాయి ప్రతాప్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పక్కా బందోబస్తు : ఎస్పీ

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

జిల్లాలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగే పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రిలిమినరీ రాత పరీక్షకు పక్కా బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని 33 పరీక్షా కేంద్రాల్లో 12,196 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, వీరిలో 9,719 మంది పురుషులు, 2,477 మంది మహిళలు వున్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10 గంటలకు పైబడి ఒక్క నిముషం దాటినా అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని ఎస్పీ స్పష్టం చేశారు. పరీక్ష సజావు నిర్వహణ కోసం అడ్మిన్ ఎఎస్పీ జగదీష్‌తో పాటు డిఎస్పీలు, ర్యాంకు అధికారులను నియమించడం జరిగిందన్నారు.

రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

రేణిగుంట, జనవరి 20 ప్రభాతవార్త:

ఇండియా రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్, రేణిగుంట బ్రాంచి ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి చీఫ్ అడ్వయిజర్ సంజీవ రాయప్ప అధ్యక్షత వహించారు. జి.జయంత్‌కుమార్‌ను బ్రాంచి సెక్రటరీగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జి.వెంకటముని, వర్కింగ్ చైర్మన్‌లుగా చొక్కలింగం, రామమూర్తి ట్రెజర్‌గా అన్బు, సహాయ ట్రెజర్‌గా గురుస్వామి, వైస్ చైర్మన్‌లుగా వెంకటేశ్వరులు, మునీర్ బాషా, శంకరయ్య, అన్వర్ బాషా, రవిచంద్రబాబు, సహాయ కార్యదర్శులుగా కృష్ణమనాయుడు, జ్ఞానశేఖర్, సుబ్రహ్మణ్యంలను ఎన్నుకున్నారు.

ఖాదరవల్లి బాబా ఉరుసు మహోత్సవం

రేణిగుంట, జనవరి 20 ప్రభాతవార్త:

రేణిగుంట శ్రీకాళహస్తి రోడ్డు వద్ద కొలువు తీరిన షాహుల్ హమీద్ ఖాదరవల్లి బాబా 48వ ఉరుసు మహోత్సవం(గంధ మహోత్సవం) శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయంనుంచి దర్గా వద్ద బాబాకు విశేష ప్రార్థనల నిర్వహించారు. ఫీకరులు ఆలపించిన భక్తి గీతాలు అందరిని అలరించాయి. పెద్ద సంఖ్యలో బాబా భక్తులు బాబాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం నుంచి విద్యుత్ దీపాలతో దర్గా దేదీప్యమానంగా వెలిగిపోయింది. అనేక మంది పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు దర్గాను దర్శించుకున్నారు. దర్గా నిర్వాహకులు ఎస్.మహబూబ్ బాషా, ఎస్ఎం జాకీరుల్లా, జెండా బాబు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నదాన నిర్వహించారు.

రెండవ రోజు కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 20 ప్రభాతవార్త:

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన ఏఆర్ఆర్ నివేదికపై ప్రజాభిప్రాయ సేకరణ రెండవ రోజైన శుక్రవారం కొనసాగింది.మూడు విద్యుత్ పంపిణీ సంస్థలైన ఏపిఈపిడిసిఎల్,ఏపిఎస్పీడిసిఎల్,ఏపిసిపిడిసిఎల్ లకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వర్చువల్ విధానంలో విశాఖలోని ఏపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 19వ తేదీ నుండి జరుగుతోంది.ఇందులో భాగంగా డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సూచనలు, అభిప్రాయాలను తెలియచేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నమోదు చేసుకున్న 57 మందిలో ఇప్పటివరకు మొత్తం 32 మంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తమ అభ్యంతరాలు, సూచనలు,అభిప్రాయాలను తెలియచేశారు. ఏపిఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి,సభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, పి.రాజగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్, ఏపిఎస్పీడిసిఎల్, ఏపిసిపిడిసిఎల్, ఏపిఈఆర్సీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా చివరి రోజైన శనివారం ఉదయం 10-30 గంటల నుండి 1 గంట వరకు,తిరిగి మద్యాహ్నం 2 నుండి సాయంత్రం 4-30గంటలవరకుజరిగేఈకార్యక్రమాన్నివిద్యుత్‌వినియోగదారులు హెచ్‌టిటిపి స్//ఎన్‌సియుబి ఇఎస్‌టి ఆర్ఇఎఎంఐఎన్‌జిఎస్. కామ్/ఎపిఇఆర్‌సిపబ్లిక్‌హియరింగ్ లింకు ద్వారా ప్రత్యక్ష ప్రసారం పొందవచ్చు.

ఏకాగ్రత ప్రార్థనతోనే సర్వం సుఖఃమయం : హాఫీజే

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త :

మనం మన పూర్వీకులు, పెద్దలు ఆచరించిన విధానాలు సిద్ధాంతాలను విడనాడుతున్నాము. సమాజులో నిలబడతాము. మనస్సు ఎక్కడో లగ్నం చేస్తున్నాము. స్వర్గస్థులు కావాలని ఆశిస్తున్నాము.ఇది సాధ్యమా? అని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన ప్రసంగిస్తూ ప్రవక్తల తరువాత మానవుల్లో అత్యుత్తములు అబూబకర్ సిద్దిఖ్ జీవిత చరిత్రను ఆయన ఆచరించిన విధానాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన అబూబకర్ సిద్దిఖ్ జీవితాన్ని ఆదర్శంగా మార్గదర్శకంగా నడుచుకోవాలని సూచించారు. ఆయన జీవితంలో ఏ నాడు నమాజును విడనాడలేదు. అల్లాహ్‌దారిని విడనాడలేదు. ప్రవక్త ఆదేశాలను విస్మరించలేదన్నారు. అంతేకాక ఆయన జీవితంలో ఏ నాడూ అబద్ధ మాడలేదు. పరులను దూషించలేదని వివరించారు.మనం పెద్దలు ఆచరించిన మార్గాలను విస్మరిస్తే మనల్ని కాలం మరచిపోతుందన్నారు. నాడు అబూబకర్ సిద్ధిఖ్ ఆచరించిన విధానాలను ఆచరించాలన్నారు. అంతేకాక నేడు మనం మసీదుల దారి విస్మరించి మొబైల్ మాయలో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలన్నారు. 'ఏకాగ్రతతో ఆకుడిన ప్రార్థనలతో' సర్వం సుఖఃమయమని మన ప్రార్థనలను అల్లాహ్ తప్పక ఆమోదిస్తారని మనకు సుఖఃశాంతులు ప్రసాదిస్తారని వివరించారు.

గంధపు మహోత్సవంలో మంత్రి రోజా

పుత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని గేట్‌పుత్తూరు నాగూరు ఖాదర్ వలి గంధపు మహోత్సవంలో శుక్రవారం రాత్రి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆమెకు ముస్లిమ్‌లు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ మాహీన్, పలువురు వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నింబజాదేవి ఆలయంలోశాస్త్రోక్తంగా కుంకుమార్చన

శ్రీకాళహస్తి, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో వెలసి ఉన్న నింబజాదేవి ఆలయంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచారకులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలందరికీ పద్మావతీదేవి అమ్మవారి కుంకుమ, పసుపు,వసుపుదారాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి తర్వాత వచ్చే తొలి శుక్రవారం సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని రాజ్‌కుమార్ తెలిపారు. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, గుమ్మళ్ళ రాజేశ్వరరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమగ్రంగా పనులను పరిశీలించండి

తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త :

గ్రామాల్లో సమగ్రంగా ఉపాధిహామీ పనులను పరిశీలించాలని ఎంపిడిఓ తరుణాక్షిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో 14,15వ విడతలో ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ చేసేందుకు వచ్చిన సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఎపిఓ సుజాత, ఎస్ఆర్‌పి రాజు, ఉపాధిహామీ పనుల తనిఖీ సిబ్బంది విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రెండేళ్ళపాటు మండలంలోని 27 పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులను సమగ్రంగా పరిశీలించి గ్రామస్తులతో చర్చించి అసలు పనులు జరిగాయా?లేవా అన్నదిశగా తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం సామాజిక తనిఖీ బహిరంగసభలో మొత్తం వివరాలు వెల్లడిస్తామన్నారు.సమావేశంలో ఎపిఓ సుజాత డిఆర్‌పిలు హజరయ్యాం

రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన

తొట్టంబేడు, జనవరి 20 ప్రభాతవార్త :

రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా తొట్టంబేడు ఎస్వీఏ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయరహదారి అథారిటీ మరియు మెగా ఇంజనీరింగ్ ఇండ్రస్టీస్ సంయుక్తంగా విద్యార్థినులకు మరియు అద్యాపకులకు రోడ్డు ప్రయాణాలు చేసేటపుడు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చక్కగా వివరించారు. వాహనాలు సరైన కండిషన్‌లో ఉండడం, హెల్మెట్ వాడకం, మత్తు పదార్థాలు ఉపయోగించి వాహనాలను నడపకుండా ఉండడం వంటి విలువైన సలహాలు ఇచ్చారు. అనంతరం యమధర్మరాజు, చిత్రగుప్తుడు వేషధారణతో ప్రయాణాలు చేసే విధానాలనుమరింతవివరంగాతెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు మరియు అద్యాపకులు పాల్గొన్నారు.

ఎపిఎస్‌జివో సంఘంపై బురద చల్లడం మానుకోండి

శ్రీకాళహస్తి, జనవరి 20 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎపిఎస్‌జివో సంఘం బురద చల్లడం కార్యక్రమం అపకపోతే అంతేస్థాయిలో స్పందించాల్సి వస్తుందని జిల్లా, తాలూకా యూనిట్ నాయకులు శాంతిదుర్గ, కార్యదర్శి శ్రీనాథ్, మరియు రాఘవరెడ్డి, భాషా, రమేష్‌లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్. సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం, తమ సంఘ గుర్తింపు రద్దుచేయాలన్న ఎపిఎన్‌జివో సంఘ అధ్యక్షుడు బండిశ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డిపై ఎపిజిఇఎ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తమ సంఘ రాష్ట్ర కార్యవర్గం కెఆర్.సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక బకాయిల అంశంపై రాష్ట్ర గవర్నర్‌ను కలవడం పట్ల ఎపిఎన్‌జివో నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏంటో తెలపాలని, ఇప్పటికీ తమ సంఘం ఎపిఎన్‌జివో వారి సంఘ భవనాలను వ్యాపార కేంద్రాలుగా మార్చేసి లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ ప్రభుత్వానికి జమాఖర్చులు చూపకుండా పన్నులు ఎగవేస్తున్నారన్నారు. సమావేశంలోపలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : సిఐ

విజయపురం, జనవరి 20 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించా లని నగరి రూరల్ సిఐ రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు భద్రత నియమాలు పాటించకుండా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలను వేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, వాహనంపై వెళ్లేటపుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడడం, మైనర్లు వాహనాలు నడపడం, ముందు వెళ్లే వాహనాలను వేగంగా దాటడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇవి చట్టరీత్యా నేరమని వివరించారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇఇ వీరభద్రం, ఎస్ఐలు నరేష్ (విజయపురం), వెంకటసుబ్బమ్మ (నింద్ర), ఎఎస్ఐ లోకనాథం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

భారీ భద్రత మధ్య కానిస్టేబుల్ పరీక్ష : ఎస్పీ

తిరుపతిక్రైం, జనవరి19 ప్రభాతవార్త:

ఈ నెల 22న జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్షకు నిమిషం ఆలస్యమైనా ప్రవేశం లేదని తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఎస్పీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలలో 31588 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రాంతాలలో హెల్ప్ డిస్కౌంట్ ఏర్పాటు చేసి అభ్యర్థులు కోసం పోలీసులు వాహనాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు. 100 మీటర్ల పరిధి వరకు వాహనాలకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డిఎస్పి స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు ఫ్లైయింగ్ స్క్వాట్‌ను నియమించిన తెలిపారు. తిరుపతి ఇన్చార్జ్‌ఆ అదనపు ఎస్పి కులశేఖర్, గూడూరు ఇన్చార్జిగా సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, పుత్తూరు ఇంచార్జి క్రైమ్ అదనపు ఎస్పి

శివయ్య సేవలో బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త :

వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.వారికి బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ స్థానిక బిజెపి నాయకులు ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. కాగా ఆలయ మర్యాదలతో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌అంజూరుతారకశ్రీనివాసులుదక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. కన్నాలక్ష్మీనారాయణ ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వెంటనే ఏర్పాటు చేసారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు.వారికి ఆలయంలోని గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందుకున్నారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను చైర్మెన్ అ ం జూ ర్ తారక శ్రీనివాసులు, మాజీ చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్‌లు అందించారు. కన్నా లక్ష్మీనారాయణకు స్వాగతం పలికిన వారిలో జనార్థన్‌రావు పవార్, నియోజకవర్గ బిజెపి నాయకులు గరికపాటి రమేష్‌బాబు, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి కనపర్తి ప్రసాద్, గాండ్ల శివకుమార్, కొండేటి గోపాల్, యువ మోర్చా హరి,భరత్, రవిరాయల్,, గిరినందసాయి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధే లక్ష్యం... ప్రభుత్వ పథకాలతో సంక్షేమం

-ఎంఎల్ఏ బియ్యపు మధుసూదనరెడ్డి

శ్రీకాళహస్తి రూరల్,జనవరి 20 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జగనన్న సంక్షేమ పథకాలకు జనం నుంచి విశేష స్పందన వస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఏర్పేడుమండలం కందాడు పంచాయతీలోని రాజపాళెం, ఎలక మిట్ట గిరిజన కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇంకేం కోరుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అర్హత ఉండి ఏ ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందలేదంటే అధికారులను ఇంటికి పంపుతామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. సోమవారం ఏర్పేడు మండలంలోని రాజపాళెం, ఎలక మిట్ట గిరిజన కాలనీలో గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ఆయన ఏర్పేడు మండలంలోని కందాడు సచివాలయ పరిధిలోని లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆయనకు వైకాపా మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి సారధ్యంలో జడ్‌పిటిసి తిరుమలయ్య, ఎంపిటిసి రేవతి,సర్పంచ్ శ్రీదేవి, రాఘవరెడ్డి, శ్రీనివాసులు, బత్తెయ్య, మునెయ్య, నాగరాజు, పరంధామరెడ్డి, రాంబత్తెయ్య, వెంకటేష్, శేఖర్, మండలాధికారులు,సచివాలయ సిబ్బంది ఎంపిడిఓ, వాలంటీర్లు భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. జగనన్న పాలనలో వేలాది మందికి పక్కాగృహాలు, సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమానాశ్రయం అభివృద్ధి,కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయన్నారు.

పేద ప్రజలను మోసం చేస్తున్న వైకాపా ప్రభుత్వం

-నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ గాలి భానుప్రకాష్

నింద్ర,జనవరి 20 ప్రభాతవార్త :

పేద ప్రజలను వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేస్తున్నరని నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ గాలి భానుప్రకాష్ తీవ్రంగా విమర్శించినారు. శుక్రవారం మండలంలోని అత్తూరు గ్రామపంచాయితీలో నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో మికోసం తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్ళలో కోటిన్నర మంది నిరుద్యోగులతో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి ఎనిమిది గంటలకు ఒక ఆడబిడ్డ అత్యాచారానికి బలౌతున్నారని అన్నారు.రోజూవారి కూలీలకు పని దొరకకుండా ప్రతి ఒక్కరు ఇబ్బందిపడుతున్నారని విమర్శించినారు.దేశంలో రాజదాని లేని రాష్ట్రం ఎదైన వుంది అంటే ఆంధ్రప్రదేశ్ అని చెప్పవచ్చును అని తెలిపారు.వైకాపా ప్రభుత్వం ఎన్నికల సమయంలో వాగ్దానాలకు,ఇప్పుడు చేస్తున్న పనులకు ఎలాంటి సంబందం లేదని విమర్శించినారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు,మాజీ సింగల్‌విండో చేర్మన్ వెంకటేశ్వర్లు చౌదరి, మండల టిడిపి కార్యదర్శి విజయకుమార్,నాయకులు మురళీనాయుడు బాబుయాదవ్, మోహన్‌రెడ్డి, గంగధరంనాయుడు, రవినాయుడు, రమేష్, పరదేశి, కోటీశ్వరరావు, వెంకటపతిరాజు, భాస్కర్, నాగూల్, బుజ్జి,రమేష్ తదితరులు పాల్గోన్నారు.

అంజేరమ్మకు ప్రత్యేక పూజలు

తిరుపతి,జనవరి 20ప్రభాతవార్త:

మహిమాన్వితమైన అంజేరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. మాఘమాసంలో పవిత్రమైన శుక్రవారం రోజు పుత్తూరుమార్గంలోని కనుమదారిలో కొలువైన అంజేర మ్మను గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రవినాయుడు భాగవతులు సాయిశ్రీనివాసులు దర్శించు కుని ప్రత్యేకపూజలుచేశారు.ప్రతిఒక్కరూఅమ్మవారినిదర్శించుకుని సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 20 ప్రభాతవార్త :

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కోకాకోల సారధ్యంలో పట్టణంలోని గోడౌన్ నుంచి నాలుగుమాడావీధుల్లో ట్రాఫిక్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ సాగింది. ఈసందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటప్ప, ఎంవిఐ దామోదరనాయుడు, శ్రీకాళహస్తి ట్రాఫిక్ ఎఎస్ఐ జనార్థన్‌నాయుడు, కంపెనీ ప్రాజె క్టుమేనేజర్ మరియు కోకా కోల సిబ్బంది, పట్టణ ట్రాఫిక్ సిబ్బంది వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్లెక్సీబ్యానర్ల యజమానులతో సమావేశం

శ్రీకాళహస్తి, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని వర్తక, వాణిజ్యసముదాయాల యజమానులకు మరియు ప్లెక్లీబ్యానర్లు ప్రింటు చేసే యజమానులతో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేడు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ బాలాజీనాయక్ తెలిపారు. ఈసందర్భంగా బాలాజీనాయక్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల నందు ప్లాస్టిక్ మరియు ప్లెక్సీలు నిషేధించమని ఉత్తర్వులు జారీచేశారన్నారు. తప్పక ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.

వైభవం..అమ్మవారి తిరుచ్చివాహనసేవ

శ్రీకాళహస్తి, జనవరి 20 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి శుక్రవారం సాయంత్రం స్వామి అమ్మవార్ల దీపారాధన అనంతరం అమ్మవారి ఆలయం వెలుపల ఉన్న మండపంలో ఆలయంలోవెలసిన జ్ఞానప్రసూనాంబదేవిని ఆలయంలోని అలంకార మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువదీర్చి వేదమంత్రాలు, మంగళవాయిద్యాలనడుమ అమ్మ వారికి ఆలయ ప్రాకారోత్సవం, తిరుచ్చి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

శివయ్య పండగలో భక్తుల భద్రతే లక్ష్యం: ఎస్‌పి

-బాల్యవివాహాలు జరిగితే చట్టపర చర్యలు

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఏడాది పండగ శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తుల భద్రతే లక్ష్యంగా పోలీసులు పని చేయాలనిజిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సూచించారు. తిరుపతిజిల్లా పోలీసు సమీక్షా సమావేశంను శ్రీకాళహస్తిలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగాజిల్లా ఎస్‌పి జిల్లాలోని డివైయస్‌పిలు,సిఐలకు పలు సూచనలు చేసారు. పోలీసులు ప్రజలతో మమేకమై పోలీసు చట్టాలపై అవగాహన కల్పించుటకు చొరవ చూపాలని సూచించారు. అంతేకాక ప్రజలతో అవగాహన కల్గి ఉండుటకు డివైయస్‌పిలు, సిఐలు రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలను చైత్యవంతుల్ని చేస్తే నేరాల సంఖ్య తగ్గుతుందని వివరించారు. కాగా శ్రీకాళహస్తిలో వచ్చే నెల 13 నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఇక్కడకు దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇదే సమయంగా దొంగలు తమ ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేస్తారన్నారు. చైన్ స్నాచర్లు,జేబు దొంగలు తమ హస్తలాఘవాన్ని ప్రదర్శిస్తారని అయితే వచ్చిన భక్తులకు భద్రత కల్పించటంలో గతంలో కన్నా మిన్నగా పోలీసులు పని చేస్తారని వివరించారు.

బాల్యవివాహాలపై దృష్టి:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆది నుంచి ఓ మూడాచారం అమలు జరుగుతుందన్నారు. స్వామి అమ్మవార్ల కళ్యాణంతో పాటు బాల్యవివాహాలు జరిగేవని అయితే పోలీసులు, వివిధ ప్రభుత్వ శాఖల చొరవతో ఈ మూఢాచారం బాగా తగ్గిందని బాల్యవివాహాల కట్టడికి పోలీసులు అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. దేవస్థానం సౌజన్యంతో గ్రామాల్లో విస్తృతంగా ంప్రచారం జరగాలని ఎస్‌పి సూచించారు బాల్యవివాహాలు చట్టరీత్యానేరం, బాల్యవివాహాలను ప్రోత్సహించిన, చేసుకున్న వారికి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతుందన్నారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు చైల్డ్ వెల్ఫేర్ వారి సహకారంతో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇక్కడ ఉత్సవాలకు ఫిబ్రవరి 17,18,19 అదనపు పోలీసుల బలగాలతో మహాశివరాత్రి బందోబస్తు నియమించటం జరుగుతుందని ఎస్‌పి వివరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పిలు వెంకటరావు, శాంతి భద్రత అడ్మిన్ కులశేఖర్, నేరవిభాగం అడ్మిన్ విమల కుమారి, జిల్లాలోని డివైయస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు హాజరయ్యారు.

మానవాళి శ్రేయస్సుకు యాగాలు,హోమాలు : టిటిడి ఛైర్మన్

తిరుమల,జనవరి 20 ప్రభాతవార్తప్రతినిధి:

హిందూ ధార్మికసంస్థ ఆధ్వర్యంలో ధర్మప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు, మానవాళి శ్రేయస్సుకోసం శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ యాగాలు, హోమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. గ్రామీణ యువత భాగస్వామ్యంతో మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, మరిన్ని కార్యక్రమాలను రూపొందిం చాలని నిర్ణయించారు. గ్రామస్థులకు భజన,కోలాటం కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సామాగ్రిని అందించేందుకు తీర్మానించారు.

కలియుగంలో నామసంకీర్తనకు ఎంతో వైశిష్ట్యం

-పురంధరదాసు ఆరాధనల్లో సువిద్యేంద్రతీర్థస్వామి

తిరుమల,జనవరి 20ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగంలో భగవంతుని నామసంకీర్తనకున్న ఎంతో వైశిష్ట్యముందని, భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని బెంగుళూరులోని రాఘవేంద్రస్వామి మఠాధిపతి సువిద్యేంద్రతీర్థ స్వామి ఉద్ఘాటించారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలలోని ఆస్థానమండపంలో జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పలువురు కళాకారులు పాల్గొన్నారు.

విజయవంతంగా ప్రత్యేక గ్రీన్ ఛానల్ కారిడార్ ద్వారా పద్మావతికి గుండె

తిరుపతి నగరం,జనవరి 20ప్రభాతవార్త:

తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాబుకు అవసరమైన గుండెను విశాఖపట్నం నుంచి తిరుపతికి, తిరుపతి విమానాశ్రయం నుంచి పద్మావతికి గ్రీన్‌ఛానల్‌కారిడార్ రూట్‌లో 24కిలోమీటర్లు 22నిమిషాల్లో గుండెను విజయవంతంగా చేర్చారు.అన్నమయ్యజిల్లా చిట్వేలుకు చెందిన నర్సయ్య,రాధమ్మ కుమారుడు విశ్వేశ్వరయ్య(15)గుండె మార్పిడి ఆపరేషన్ శుక్రవారం మధ్యాహ్నం ఆస్పత్రి వైద్యులు మొదలుపెట్టారు. ఇప్పటివరకు వెయ్యిమంది చిన్నారులకు శస్త్రచికిత్సలు నిర్వహించిన ఘనత పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు దక్కింది.

అందరికీ సంక్షేమ ఫలాలే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి రోజా

పుత్తూరురూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

అందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి రోజా అన్నారు. శుక్రవారం పుత్తూరు మండలం పరమేశ్వర మంగళం సచివాలయ పరిధిలోని బీసీ కాలనీ, ఆది ఆంధ్రవాడ, వడ్డిండ్లు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మహిళలు, యువత, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందో సంక్షేమ బుక్లెట్ వివరాలతో లబ్ధిదారులకు వివరిస్తూ మరోకసారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గడప గడపలో ప్రజల నుంచి ఎదురైన సమస్యలకు వారి సమక్షంలోనే పరిష్కారం చేస్తూ దీర్ఘకాలిక సమస్యలను గడువుతో పరిష్కారంచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మునివేలు, ఎంపీడీవో ఇందిరమ్మ, ఎంపీటీసీ శ్రీజ, సర్పంచ్ మల్లిక, ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, హరీష్, నాయకులు బుజ్జి, షణ్ముగం, దాసు, నరసింహులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎన్‌బికెఆర్ విద్యార్థి ఎంపిక

కోట, జనవరి 20 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న యరసాని భార్గవ్ అనే విద్యార్థి ఈ నెల 26న విజయవాడలో రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల సమక్షంలో జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైనట్లు కళాశాల నావిల్ వింగ్ ఎన్‌సిసి ఆఫసర్ డాక్టర్ వి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆ మేరకు ఆ విద్యార్థిని శుక్రవారం కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే గణతంత్ర వేడుకల్లో యరసాని భార్గవ్, ఢిల్లీలో జరగబోవు గణతంత్ర వేడుకల్లో క్యాడెట్ కెప్టెన్ కె.జాహ్ని తమ కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన ఎన్‌సిసి అధికారి మల్లికార్జునరెడ్డిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో, ఎన్‌సిసిలో, అన్ని కార్యక్రమాల్లో చాలా చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు.

రౌండ్‌టేబుల్ సమావేశం కరపత్రాలు ఆవిష్కరణ

·గూడూరు, జనవరి 20 ప్రభాతవార్త :

గూడూరు పట్టణంలోని ప్రధాన పోస్టల్ కార్యాలయ ఆవరణలో ఉనన అంబేడ్కర్ విగ్రహం ఎదుట జైభారత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై భారత్ ప్రతినిధి నాగరాజు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా జై భారత్ పోరాడుతోందన్నారు. బీఎస్పీ సీనియర్ నాయకుడు నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ శనివారం ఉదయం విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించనున్న హిందూ ముస్లింల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశానికి లౌకిక వాదులందరూ తరలిరావాలని కోరారు. మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి అన్వర్‌బాషా మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యత కోసం జై భారత్ కృషి చేస్తోందన్నారు. రౌండ్‌టేబుల్ సమావేశానికి తరలి రావాలని కోరారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ జై భారత్ సంస్థ ముస్లింలపై దాడులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ మత సామరస్యానికి బీజాలు వేస్తోందని కొనియాడారు. రౌండ్ టేబుల్ సమావేశానికి పట్టణ మైనారిటీ సంఘాల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ సమితి సభ్యులుఫారూఖ్,ఆరిఫ్,దళిత,మైనారిటీ, బీసీ సంఘాల నాయకులు, జైభారత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

18 ఏకగ్రీవ పంచాయతీలకు రూ.1 కోటి విడుదల

- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

జిల్లాలో ఏకగ్రీవ పంచాయతీలకు రెండవ విడత 18 పంచాయతీలకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ తెలిపారు. 2021 గ్రామం పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా ఎన్నికైన పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత 135 కోట్ల రూపాయలను విడుదల చేసిందని, ప్రస్తుతం రెండవ విడత కింద 8 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. ఇందులో చిత్తూరు జిల్లాకు సంబంధించి ఒక కోటి రూపాయల నిధులను పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కోన శశిధర్ విడుదల చేశారన్నారు. బంగారుపాళ్యం గ్రామ పంచాయతీకి రూ.15 లక్షలు, బంగారుపాళ్యం మండలంలో తిమ్మోజిపల్లి, మొగిలి వెంకటగిరి గ్రామ పంచాయతీలకు ఐదేసి లక్షల రూపాయలు, వెదురుకుప్పం మండలంలో అగ్గిచేనుపల్లి, సంతబయలు, టికెఎం పురం, యనమలమంద పంచాయతీలకు ఐదేసి లక్షల రూపాయలు, తవణంపల్లి మండలంలో మాధవరం, ఎగువ తడకర, దిగువమాఘం, ఇచనేరి, మైనగుండ్లపల్లి, తొడతర గ్రామ పంచాయతీలకు ఐదేసి లక్షల రూపాయలు, జిడినెల్లూరు మండలంలో అగరమంగళం, ఎల్లాపల్లి గ్రామ పంచాయతీలకు ఐదేసి లక్షలు, ఐరాల మండలంలో 45 కొత్తపల్లి, మద్దిపట్లపల్లి పంచాయతీలకు ఐదేసి లక్షల రూపాయలు, విజయపురం మండలంలో విజయపురం పంచాయతీకి ఐదు లక్షల రూపాయలు చొప్పున మొత్తం ఒక కోటి రూపాయలు విడుదలైనట్లు జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ తెలిపారు.

డ్రైవింగ్‌లో కళ్ళే అతి ప్రధానం

- జిల్లా రవాణా అధికారి బసిరెడ్డి

చిత్తూరు, జనవరి 20 ప్రభాతవార్త:

శరీరంలోని అవయావాల్లో కళ్ళు అత్యంత ప్రధానమైనదని, వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా రవాణా అధికారి బసిరెడ్డి పేర్కొన్నారు. రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం వివిధ రకాల వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిసి బసిరెడ్డి వాహన డ్రైవర్లు, యాజమానులకు కంటి మందులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి బసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వున్న వేలాది వాహనాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి సైతం అత్యధికంగా జిల్లాకు వాహనాలు వస్తుంటాయన్నారు. ప్రమాదాలు సాధారణంగా తెల్లవారుజామున జరుగుతాయని, ఇందుకు ప్రధాన కారణం నిద్ర తక్కువగా వుండటమే అన్నారు. అవసరమైన మేరకు నిద్రపోయి ఆపై వాహనాలను నడిపితే ప్రమాదాలు జరుగవన్నారు. ఇటీవల మంచు పెరగడం, ఆ సమయంలోనే ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనికి కారణం కనుచూపులో ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించకపోవడమే అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వాహనాలు నడిపే డ్రైవర్లు, 40 సంవత్సరాలు పూర్తయిన డ్రైవర్లు పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించుకోవాలన్నారు. అలాగే డయాబెటిక్‌తో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు వున్న వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేసుకొని మందులు వాడితే జీవితం మన చేతిలోనే వుంటుందన్నారు. ప్రభుత్వం డ్రైవర్లకు అందుబాటులో అనేక ఏర్పాట్లను చేపట్టిందని, దీనిని సద్వినియోగించుకొని కంటి జబ్బులు రాకుండా చికిత్స చేయించుకొంటే జీవితంను సంతోషంగా గడపాలన్నారు. తిరుపతి నారాయణాద్రి ఆసుపత్రి వైద్యాధికారులు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేసి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు మధుసూధన్, రాజేశ్వరరావు, మురళి, వాసుదేవరెడ్డి, శివకుమార్, ఇస్మాయిల్‌ఖాన్, శ్వేత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణ

తిరుపతి కార్పొరేషన్, జనవరి 20 ప్రభాతవార్త :

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పూర్తి అదనపు భాద్యతలు స్వీకరించిన తుడా విసి హరిక ృష్ణ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వున్న అనుపమ అంజలి వ్యక్తిగత సెలవుపై వెళ్లడంతో ఫిబ్రవరి 4వ తేది వరకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా తుడా విసిగా వున్న హరికృష్ణకు పూర్తి అదనపు భాద్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం హరికృష్ణ కమిషనర్‌గా పూర్తి అదనపు భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారి కెఎల్ వర్మ, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆత్మీయుని ఇంట్లో... ఆతిథ్యాన్ని స్వీకరించిన కన్నా

శ్రీకాళహస్తి,జనవరి 20 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ చైర్మెన్ దివంగత నేత శాంతా రాంజె పవార్‌తో కేంద్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణతో ఎంతో సఖ్యత ఉండేది. అయితే ఆయన స్నేహా ధర్మాన్ని ఆయన లేకున్నా మరువకుండా కన్నా లక్ష్మీనారాయణ ఆచరిస్తున్నారు. శాంతారాంజె పవార్ ఉన్నపుడుఎలా సఖ్యతగా స్నేహంగా వ్యవహరించే వారో అలాగే నేడు ఆయన భౌతికంగా లేకున్నా కన్నా లక్ష్మీనారాయణ ఆచరిస్తున్నారు. శుక్రవారం కన్నాలక్ష్మీనారాయణ శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన పాత స్నేహాన్ని మరువకుండా పవార్ ఇంటికి వెళ్ళి వారి అన్నదమ్ములతో కలసి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతారాం జె.పవార్ తనకు చిర కాలమిత్రుడని పవార్ కుటుంబంతో తాను పార్టీలకతీతంగా అనుబంధం ఉందన్నారు. శాంతారాం.జె పవార్ లాంటి మంచి మనిషి లేని లోటు తీరదని ఆయన కుటుంబసభ్యులు కూడా తనను అదేవిధంగా ఆదరిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమాల్లో పవార్‌కుటుంబసభ్యులు జనార్థన్‌రావు జెపవార్,ప్రతాప్‌రావు వి పవార్,ముకుందరావు జెపవార్,అర్చన జె పవార్,సిద్దు జె పవార్, జివి రామణమూర్తి (స్వామి)ఆవుల జయరామయ్య తదితరులు పాల